క్లుప్తంగా

నేడు చెర్లోపల్లిలో హెల్త్ క్యాంపు

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు క్యాంపు ప్రారంభమవుతుందన్నారు. ఈ గ్రామస్తులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తంబుగానిపల్లెలో..

బంగారుపాళెం: మండలంలోని తంబుగానిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ లోహిత్‌చెంగల్‌రాయన్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు ఉపకారవేతనం



విద్యార్థినికి చెక్ అందిస్తున్న రామచంద్రనాయుడు

పూతలపట్టు: ప్రతిభ కలిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు అమరరాజ సంస్థ అధినేత గల్లా రామచంద్రనాయుడు ఆర్థిక సాయం చేశారు. మండలంలోని పేటమిట్టలో ఉన్న మంగల్ విద్యాలయ 48వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం 150 మంది మెడిసిన్, ఇంజినీరింగ్, పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.40 లక్షల వరకు ఉపకార వేతనంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్లా విజయనాయుడు, మహదేవనాయుడు, రాజశేఖర్, ధనంజయనాయుడు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి పూతలపట్టు విద్యార్థి ఎంపిక



ఏ శ్రావణ్‌కుమార్

పూతలపట్టు: మండలంలోని బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థి ఏ శ్రావణ్‌కుమార్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరులో శనివారం నిర్వహించిన 67వ ఎస్‌జీఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ అండర్‌-17 హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి విభాగంలో చిత్తూరు జిల్లా మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీలకు పూతలపట్టు గురుకుల పాఠశాల నుంచి శ్రావణ్‌కుమార్, నవీన్‌కుమార్ హాజరయ్యారు. ప్రతిభను ప్రదర్శించిన శ్రావణ్‌కుమార్ జాతీయ స్థాయి పోటీకి ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. త్వరలో మధ్యప్రదేశ్‌లో నిర్వహించే పోటీలకు శ్రావణ్‌కుమార్ హాజరవుతారని తెలిపారు.

వాహనాల వేలం.. రూ.1.95 లక్షల ఆదాయం



వాహనాల వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

గుడిపాల: మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శనివారం సెబ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాబుశ్రీధర్ వేలం పాట నిర్వహించారు. ఇందులో 11 ద్విచక్ర వాహనాలు, ఒక బొలేరో వాహనం, ఆటోలకు వేలం నిర్వహించగా ఇందులో రూ.1.95 లక్షలు వచ్చినట్లు తెలియజేశారు. ఈ వాహనాలన్నీ తుక్కు(స్క్రాప్)కు సంబంధించినవేనని ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు గుడిపాల ఏఎస్‌ఐలు చలపతి, మునివేలు పాల్గొన్నారు.

జాతిపిత అడుగుజాడల్లో నడుద్దాం

- వాడవాడలా గాంధీ జయంతి
- ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మునికి ఘన నివాళి
- ఐరాల మండలంలో పారిశుధ్య కార్మికులకు సత్కారం



చిత్తూరు: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద



ఐరాల: పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చిత్తూరు కలెక్టరేట్: భారత జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడుద్దామని వక్తలు పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు వాడవాడలా ఘననివాళి అర్పించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను, త్యాగాన్ని కొనియాడారు. మహాత్ముడు చేసిన ఉద్యమాలను స్మరించుకున్నారు. గాంధీ మార్గం ఆదర్శనీయమని డీఆర్‌ఓ రాజశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన మహాత్ముని జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ కులశేఖర్ పాల్గొన్నారు. ఆర్‌డీఓ కార్యాలయంలో జాతిపిత చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆర్‌డీఓ రేణుక మాట్లాడుతూ గాంధీజీ త్యాగాలు అమూల్యమన్నారు. కార్యక్రమంలో ఏఓ రామాంజులు నాయక్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ అధికారుల కార్యాలయంలో ఈఓ వెంకటేశు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బంగారుపాళెం: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి నాయకులు, అధికారులు పూజలు చేసి నివాళులర్పించారు. ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యం కోసం గాంధీజీ శాంతియుత ఉద్యమాలు చేశారన్నారు. గ్రామ స్వరాజ్య స్థాపనకు మహాత్ముడు అనుసరించిన బాటలో నడవాలని సూచించారు. మరో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని గుర్తుచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజ రావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గాంధీ బాటలో పయనించాలి

ఐరాల: ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగితే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందని ఈఓపీఆర్డీ కుసుమకుమారి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామల, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

మండలంలోని ఎం.పైపల్లె పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను సచివాలయ ఆవరణలో గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, ప్రజారోగ్యాన్ని కాపాడడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను సన్మానించడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదినారాయణరెడ్డి, మునస్వామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

తవణంపల్లె: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ గాంధీజీ గ్రామ స్వరాజ్యం కోసం కన్న కలలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని కొనియాడారు.

మహాత్ముని సేవలు మరువలేనివి

పూతలపట్టు: జాతిపిత మహాత్ముని సేవలు మరువలేనివని ఏఓ చంద్రశేఖర్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కుమార్, రాజా, శ్రీదేవి, శ్యామ్ ప్రసాద్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం

గుడిపాల: మహాత్ముడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ రమ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమాన్ని అహింసాయుతంగా నడిపించిన మహానేత మన జాతిపిత గాంధీజీ అని కొనియాడారు.







చిత్తూరు: కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ రాజశేఖర్ నివాళి, కాణిపాకం: నివాళులర్పిస్తున్న ఆలయ ఈఓ వెంకటేశు, అధికారులు, బంగారుపాళెం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ అమరావతి, తవణంపల్లె: ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి నివాళి, పూతలపట్టు: ఏఓ చంద్రశేఖర్ నివాళి

మూడు చక్రాల సైకిళ్లు పంపిణీ



మూడు చక్రాల సైకిళ్ల లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్సీ భరత్

గుడుపల్లె: మండలంలోని పాగురుపల్లెలో సోమవారం ఐదుగురు వికలాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన మూడు చక్రాల సైకిళ్లను జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ పంపిణీ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా పాఠశాలలో ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, సర్పంచ్ మీనాక్షి, ఎంపీటీసీ రాజేశ్వరి, రెస్కో మాజీ చైర్మన్ సోమశంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు వెంకటేష్‌రెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే గ్రామస్వరాజ్యం

కార్వేటినగరం: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగనన్నతోనే సాధ్యమైందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం అన్నూరులో రూ.61.80 లక్షలతో నిర్మాణం చేపట్టిన రైతుభరోసా కేంద్రం, సచివాలయ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాడు గాంధీజీ కన్న కలలను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న నెరవేరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులో తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు రాయితీపై విత్తనాలు, ఎరువులను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. అనంతరం ఆయన పీఆర్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ జయచంద్రారెడ్డితో కలసి సచివాలయ భవనం, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

క్లాత్ బ్యాంక్ సేవ అభినందనీయం

పుంగనూరు: పేద ప్రజలకు ఉచితంగా దుస్తులు ఇవ్వాలనే సామాజిక సేవా దృక్పథంతో క్లాత్ బ్యాంక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని సీఐ రాఘవరెడ్డి అన్నారు. పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద లయన్స్ క్లబ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ పి.శివ, క్లబ్ అధ్యక్షుడు త్రిమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లాత్ బ్యాంక్‌ను సీఐ రాఘవరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు తమ పాత బడిన దుస్తులను పారేయకుండా క్లాత్ బ్యాంక్‌కు ఇవ్వాలని కోరారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన దుస్తులను డ్రై వాష్ చేసి క్లాత్ బ్యాంకులో ఉంచుతామని, అవసరమైన పేదలు వాటిని తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు ముత్యాలు, శ్రీరాములు, మహేంద్రరావు, రజి అహమ్మద్, సురేష్, వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి పాదానికి ఆలయం

- గోవిందరాజుల గుట్టపై ఆలయ నిర్మాణానికి తీర్మానం
- శనివారాల్లో గుట్టపై భక్తుల భజనలు, ప్రత్యేక పూజలు



శ్రీవారి పాదం



పూజలు చేస్తున్న భక్తులు

చిత్తూరు రూరల్: గోవిందరాజుల గుట్టలో ఇటీవల శ్రీవారి పాదం వెలుగుచూసింది. ఆ పాదం తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. గత కొన్ని రోజులుగా భక్తుల తాకిడి పెరుగుతూ వస్తోంది. నిత్యం పూజలు జరుతున్నాయి. శనివారాల్లో గుట్టపై భజనలు, విశేషపూజలు, గోవింద నామస్మరణలతో మార్మోగుతోంది. ఈ క్రమంలోనే శ్రీవారి పాదానికి ఆలయం నిర్మించాలని 23 గ్రామాల ప్రజలు తీర్మానం చేశారు. చిత్తూరు మండలం టి.వేపనపల్లి సమీపంలోని ఓ గుట్ట 23 గ్రామాల మధ్యలో దర్శనమిస్తోంది. దీనికి పూర్వం నుంచి గోవిందరాజుల గుట్ట అనే పేరుంది. పెరటాసి నెల మొదలైతే ఆ గ్రామ ప్రజలు శనివారం విధిగా ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. ఈ క్రమంలో ఆ గుట్టకు దండం పెట్టి, గోవింద నామస్మరణ చేస్తారు. ఆ తర్వాతే ఇంట్లో పూజలు చేసి ఉపవాస దీక్షలు విరమిస్తారు. అయితే రెండు నెలల కిత్రం టి.వేపనపల్లి, జంభూగోళంపల్లి గ్రామస్తులు గుట్టలో మట్టి తవ్వకాలు చూసి అక్కడికెళ్లారు. తవ్వకాల వద్ద ఓ పెద్దబండపై శ్రీవారి పాదం ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయం ఆనోటా, ఈనోటా పడి మండల మొత్తం పాకింది.

ఎగబడుతున్న భక్తజనం

ఆగుట్టపై శ్రీవారి పాదం ఉందంటూ ఊరు పెద్దలు చెప్పడంతో గుట్టకు జనం ఎగబడ్డారు. నిత్యం పూజలు చేయడం మొదలుపెట్టారు. క్రమక్రమంగా శనివారాల్లో అక్కడ విశేష పూజలు జరుగుతున్నాయి. 23 గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో శ్రీవారి పాదాన్ని కొలుస్తున్నారు. శ్రీవారి భక్తులు ఈ పాదంను తిలకించేందుకు ఇతర ప్రాంతాల నుంచి తరలివస్తుండడం విశేషం. ఇక్కడికి వచ్చిన భక్తులందరూ పూజలు చేస్తున్నారు. శనివారాల్లో భజనలు చేసుకుంటూ ఊరేగింపుగా వెళుతున్నారు. అక్కడ ఉదయం 6 గంటల నుంచే అభిషేకంతోపాటు శాస్త్రోక్తంగా వేదపండితులచే పూజలు జరిపిస్తున్నారు. దీంతో భక్తుల తాకిడి పెరిగింది. గుట్ట గోవింద నామస్మరణలతో పులకరించిపోతోంది. పలువురు భక్తులు ఉపవాస దీక్షలు పాటించి భజనలు, పూజలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు గుట్టపైనే గడుపుతూ భక్తి భావాన్ని చాటుకుంటున్నారు. మిగిలిన రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

ఆలయ నిర్మాణానికి తీర్మానం

భక్తుల తాకిడి పెరగడంతో తొలుత గ్రామస్తులంతా ఏకమై దారి ఏర్పాటు చేసుకున్నారు. భక్తులు వెళ్లేందుకు అనువుగా రోడ్డును చదును చేయించారు. ఆపై చుట్టూ పక్కల గ్రామస్తులతో సమావేశమయ్యారు. గ్రామాల వారీగా ముగ్గురు సభ్యుల చొప్పున ఎంపిక చేశారు. త్వరలో శ్రీవాణి ట్రస్టును సంప్రదించనున్నారు. ఆ తర్వాత ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టేలా ప్రణాళికలు రూపొందించే పనుల్లో నిమగ్నమయ్యారు.



గోవిందరాజుల గుట్టపైకి ఏర్పాటు చేసిన దారి



గుట్టపై భక్తుల రద్దీ



గుట్టపై భజన చేస్తున్న భక్తులు



రథోత్సవంలో కళాకారుల ప్రదర్శన



వరసిద్ధునికి పూజలు చేస్తున్న విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి

శాస్త్రోక్తంగా సంకటహర చతుర్థి వ్రతం

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో సోమవారం సంకటహర చతుర్థి గణపతి వ్రతాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం, సాయంత్రం నిర్వహించే సంకటహర గణపతి చతుర్థి వ్రతంలో ఉదయం ఉత్సవ మూర్తులను అలంకార మండపంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంకటహర గణపతి చతుర్థి వ్రతాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వ్రత పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ తాజా మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వినాయక స్వామి ఆస్థాన మండపంలో సోమవారం కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఉదయం నుంచి భరతనాట్యం, గాయకులు భక్తి గీతాలు, పౌరాణిక నాటకాలు ప్రదర్శించారు. అనంతరం కళాకారులకు ఆలయ తాజామాజీ చైర్మన్ మోహన్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందించారు.



వ్రతం నిర్వహిస్తున్న ఆలయ వేదపండితులు, పాల్గొన్న భక్తులు




అలరించిన మయూర నాట్యం, కళాకారులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న తాజామాజీ ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి



భరతనాట్యం చేస్తున్న కళాకారులు

జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవం

చిత్తూరు అర్బన్ : చిత్తూరులోని జైల్లో సోమవారం ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ పాల్గొని ప్రసంగించారు. గాంధీజీ చెప్పినట్లుగా ఖైదీలు సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. సత్ప్రవర్తన ఉంటే విడుదల చేస్తారని చెప్పారు. జిల్లా జైలర్, సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

వెదురుకుప్పం: మండల కేంద్రంలోని ఐటీఐలో 2023–24 సంవత్సరానికి గాను 5వ విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ భైరవుడు తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ వివిధ ట్రేడ్‌లలో ఖాళీగా ఉన్న వాటి కోసం ఈనెల 7తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9533723022, 9492571731 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.